# అందాల బ్యూటీ రాశి ఖన్నా.. రీ ఎంట్రీ ఇవ్వనుందా?

తన పేరులోనే రాశిని పొందుపరచుకున్న నటి రాశిఖన్నా. హీరోయిన్‌గానూ తన రాశి బాగానే ఉంది. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా రేంజ్‌కు ఎదిగిన భామ తమిళంలో ఇమైకా నొడికల్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. నయనతార ప్రధాన పాత్రను పోషించిన ఈ చిత్రంలో అధర్వ కథానాయకుడిగా నటించారు. ఆ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత నటి రాశిఖన్నా తమిళంలో కొన్ని చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాశి ఖన్నా చివరిగా ధనుశ్, నిత్యామీనన్ జంటగా నటించిన తిరుచిత్రంబలం చిత్రంలో కీలకపాత్రను పోషించారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. అయినా ప్రస్తుతం రాశి ఖన్నా వరుసగా చిత్రాలు చేయడం లేదు. ఆమెకు అవకాశాలు రాకపోవడం లేక ఇతర భాషల్లో నటించడంతో సమయం సరిపోవడం లేదా అనేది తెలియాల్సి ఉంది. అయితే సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు అవసరమైతే అందాల ఆరబోతకు సై అంటున్నారు. అదేవిధంగా కోలీవుడ్‌లో మంచి చిత్రాల్లో నటించాలన్న కోరికను ఈ బ్యూటీ వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒక ఈవెంట్‌లో పాల్గొన్న రాశిఖన్నా తన భావాలను వ్యక్తం చేస్తూ అభిమానులు ఇష్టపడే కథానాయకగా సినిమాల్లో కొనసాగడం సంతోషంగా ఉందన్నారు. అయితే ఇంకా తన జీవితంలో పెద్ద కల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అంతా మంచే జరుగుతుందని ఆశిస్తున్నట్లు రాశిఖన్నా తెలిపారు





# విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రారంభం

విజయ్ దేవరకొండ కొత్త సినిమా రౌడీ జనార్దన్ ప్రారంభమైంది. 'రాజా వారు రాణి గారు' సినిమాతో మెప్పించిన క్లాసిక్ డైరెక్టర్ రవికిరణ్ ఇప్పుడు విజయ్‌తో భారీ యాక్షన్ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా కీర్తి సురేష్ నటిస్తుంది. గతంలో వీరిద్దరు కలిసి మహానటి మూవీలో కలిసి పనిచేశారు. ఇప్పుడు విజయ్‌కు జోడీగా ఆమె నటిస్తున్నారు. గతేడాదిలో కీర్తి పెళ్లి జరిగిన విషయం తెలిసిందే. వివాహం తర్వాత ఆమె చేస్తున్న భారీ చిత్రం ఇదే కావడం విశేషం. ఫ్యామిలీస్టార్ మూవీ తర్వాత నిర్మాత దిల్ రాజు మరోసారి విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్నారు. తాజాగా జరిగిన పూజా కార్యక్రమంలో నిర్మాత అల్లు అరవింద్ కూడా పాల్గొన్నారు. SVC బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. 2026లో ఈ మూవీ విడుదల కానుంది. ఇందులో విలన్‌గా నటుడు రాజశేఖర్ నటించబోతున్నారని సమాచారం.

# శ్రీలీలకు గోల్డెన్ ఛాన్స్..

## క్రేజీ హీరోతో రెండు సినిమాలు

ఇటీవల అమరన్ చిత్రంతో సంచలన విజయాన్ని అందుకుని మదరాసి చిత్రంతో కమర్షియల్ సక్సెస్‌ను సాధించిన నటుడు శివకార్తికేయన్. ఈయన తాజాగా సుధా కొంగర దర్శకత్వంలో పరాశక్తి చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇది ఈయన నటిస్తున్న 25వ చిత్రం అన్నది గమనార్హం. నటుడు రవి మోహన్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఇందులో నటుడు అధర్వ ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. టాలీవుడ్‌లో క్రేజీ కథానాయకిగా గుర్తింపు పొందిన శ్రీలీల( Sreeleela) కోలీవుడ్ ఎంట్రీకి లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రం ద్వారా నేరుగా తమిళ ప్రేక్షకులకు ఆమె పరిచయం అవుతున్నారు. కాగా రాజకీయ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన వెంటనే సిబి చక్రవర్తి దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించబోతున్నారని సమాచారం. ఇంతకు ముందే వీరిద్దరి కాంబినేషన్‌లో డాన్ వంటి సూపర్ హిట్ చిత్రం రూపొందిందన్నది గమనార్హం. ఈ చిత్రం నవంబర్ నెలలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనున్నారట.టీ మూవీలో కూడా నటి శ్రీలీల కథానాయకిగా నటించనున్నట్లు గట్టిగానే ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే లేదు. ఇదే గనుక నిజం అయితే ఈ బ్యూటీ బ్యాక్ టు బ్యాక్ శివకార్తికేయన్‌తో సినిమాలు చేసిన హీరోయిన్‌గా గుర్తింపు పొందుతుంది.





# మోదీతో చరణ్ దంపతులు భేటీ..

ప్రధాని నరేంద్ర మోదీని మెగా హీరో రామ్ చరణ్ దంపతులు కలిశారు. ఆయనతో శనివారం భేటీ అయ్యారు. రీసెంట్‌గా ఢిల్లీలో ఆర్చరీ లీగ్ మొదలైంది. ఈ కార్యక్రమాన్ని రామ్ చరణ్ లాంచ్ చేశారు. సదరు లీగ్ సక్సెస్ అయిన సందర్భంగా మోదీని కలిసినట్లు చరణ్ చెప్పుకొచ్చారు. ఈ మేరకు కొన్ని ఫొటోల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'మన ప్రధానమంత్రిని కలవడం ఎంతో గౌరవంగా అనిపించింది. ఆర్చరీ ప్రీమియర్ లీగ్ వెనుకున్న విజన్‌ని పంచుకోవడం గర్వంగా ఉంది. విలువిద్య మన సాంస్కృతిక వారసత్వంలో ముఖ్యమైన భాగం. ఏపీఎల్ ద్వారా దీన్ని తిరిగి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయాలన్నది మా ఆశయం. భారతదేశంలో అద్భుతమైన ప్రతిభ ఉంది, ఈ వేదిక వాళ్లను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడుతుంది' అని చరణ్ చెప్పుకొచ్చాడు. మన దేశంలో క్రికెట్, కబడ్డీ, ఫుట్‌బాల్ తదితర గేమ్స్‌కి లీగ్స్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది తొలిసారి ఆర్చరీ(విలువిద్య) లీగ్ పోటీలు నిర్వహించారు. మొత్తంగా ఆరు జట్లు పాల్గొన్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఝార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ టీమ్స్ పోటీ పడ్డాయి.

చరణ్ సినిమాల విషయానికొస్తే.. ఈ ఏడాది సంక్రాంతికి 'గేమ్ ఛేంజర్'తో వచ్చాడు. కానీ ఆకట్టుకోలేకపోయాడు. ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చిలో థియేటర్లలో రిలీజ్ అని చాన్నాళ్ల క్రితమే ప్రకటించారు. అయితే షూటింగ్ ఆలస్యమవుతోంది. వేసవికి వాయిదా పడొచ్చనే రూమర్స్ వినిపిస్తున్నాయి.

# యాక్టింగ్ వద్దట.. ఎంతసేపూ కోహ్లి, రోహిత్ అంటుంటాడు..

స్టార్ సెలబ్రిటీల పిల్లలు యాక్టింగ్ వైపే మొగ్గు చూపుతూ ఉంటారు. అలా సైఫ్ అలీఖాన్) మొదటి భార్య (అమృత సింగ్) పిల్లలు ఇబ్రహీం అలీ ఖాన్, సారా అలీ ఖాన్ కూడా పేరెంట్స్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. అయితే సైఫ్ కరీనా కపూర్ పిల్లలు మాత్రం యాక్టింగ్‌పై అంతగా ఆసక్తి చూపించడం లేదట! ఈ విషయాన్ని కరీనా తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించింది.

**యాక్టింగ్ ఇంట్రస్ట్ లేదు**

సైఫ్ అలీఖాన్ సోదరి సోహా అలీ ఖాన్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌కి కరీనా హాజరైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తైమూర్‌కు యాక్టింగ్‌పై ఏమాత్రం ఆసక్తి లేదు. డ్రామా క్లాసుల్లో జాయిన్ అవుతావా? అని అడిగితే వాడు నో చెప్పేవాడు. ఒకసారి యాక్టింగ్ ట్రై చేసి చూడు అని అడిగితే.. లేదమ్మా, యాక్టింగ్ నేను ఎంజాయ్ చేయలేను అన్నాడు. అందుకే వాడిని నేను బలవంతం చేయదల్చుకోలేదు.

**కోహ్లి బ్యాట్ ఇప్పిస్తావా?**

సైఫ్‌కు వంట చేయడం ఇష్టం. తండ్రిని చూసి వాడు కూడా కుకరీ క్లాస్‌లో జాయిన్ అవుతానన్నాడు. వాడెప్పుడూ నాతోపాటు సెట్స్‌కు రాలేదు. ఏ యాక్టర్‌నూ కలవలేదు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ నీ ఫ్రెండ్సేనా? వాళ్ల బ్యాట్ ఇవ్వమని మెసేజ్ చేస్తావా? లియోనాల్ మెస్సీ ఫోన్ నెంబర్ నీ దగ్గరుందా? ఇలాంటి ప్రశ్నలే అడుగుతుంటాడు. వాళ్లెవరి నెంబర్లూ నా దగ్గర లేవని చెప్పేదాన్ని. వాడికి యాక్టర్స్ గురించి పెద్దగా ఏమీ తెలీదు. ఎంతసేపూ విరాట్‌తో మాట్లాడిస్తావా? అంటూ క్రీడాకారుల గురించే ఆరా తీస్తుంటాడు అని చెప్పుకొచ్చింది.



సైఫ్-కరీనా ఫ్యామిలీ

సైఫ్ కరీనా కపూర్ 2012లో పెళ్లి చేసుకున్నారు. వీరికి 2016లో తైమూర్ జన్మించాడు. 2021లో జహంగీర్ పుట్టాడు. సైఫ్ జంట ఎంత పెద్ద సెలబ్రిటీలైనా సరే.. పిల్లల స్కూల్ ఈవెంట్స్‌కు మాత్రం తప్పక హాజరవుతూ ఉంటారు. తైమూర్‌కు స్పోర్ట్స్ అంటేనే ఇష్టం అని కరీనాయే స్వయంగా చెప్తోంది. మరి జహంగీర్ కూడా అన్నలాగే ఆలోచిస్తాడా? పేరెంట్స్ దారిలో పయనిస్తాడా చూడాలి!

OWNED BY N SREENIVAS RAO. EDITED, PRINTED AND PUBLISHED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com